

ఎంపికైన ఉద్యోగార్థులకు ఆఫర్ లెటర్ అందజేస్తున్న ఎమ్మెల్యే, విప్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

# ఒక తరం బాగుండాలనే ఆలోచన మాది



- తమ కుటుంబమే బాగుండాలని ఆలోచన వారిది
- హైదరాబాద్‌కు ప్రత్యామ్నాయంగా భారత్ ఫ్యూచర్ సిటీ
- మాజీలు విదేశాల్లో ఉండి ప్రాజెక్టును వ్యతిరేకించడం హాస్యాస్పదం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 23 ప్రభాతవార్త:** ఒక తరం బాగుండాలనే ఆలోచన మేము చేస్తుంటే , తమ కుటుంబమే బాగుండాలని ఆలోచిస్తోంది ఒక కుటుంబం" అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. 99 రోజులప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్ నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలోని ఐడీఓసీలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెగా జాబ్ మేళా ద్వారా ఎంపికైన ఉద్యోగార్థులకు ఆఫర్ లెటర్లను అందజేశారు. అలాగే వివిధ క్రీడల్లో విజేతలైన క్రీడాకారులకు మెడల్స్,ప్రశంసాపత్రాలు అందించి,రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో పాటు, ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేసి, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సులను ప్రవేశపెడుతున్నామని చెప్పారు. డిగ్రీ కాలేజీలలో జాబ్ ఓరియెంటెడ్ కోర్సులను ప్రారంభించి యువతకు ఉపాధి అవకాశాలను పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు తగ్గినా, యువతకు నైపుణ్యాలు ఉంటే ఎక్కడైనా ఉద్యోగాలు పొందగలరనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇప్పటికే ఈ చర్యల ఫలితాలు కనిపిస్తున్నాయని తెలిపారు. విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టిన ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తూ నాణ్యమైనవిద్య అందించేందుకు కృషి చేస్తోందన్నారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమిస్తూ విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో ఇంజనీరింగ్, లా కాలేజీలు, ట్రిపుల్ ఐటీ, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, అడ్వాన్స్ లెర్నింగ్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రైజింగ్ విజన్ 2047" లక్ష్యంగా రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలపడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. యువత అవసరాలకు అనుగుణంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు ప్రత్యామ్నాయంగా భారత్ ఫ్యూచర్ సిటీ" ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేస్తూ 40లక్షల మందికి పైగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ప్రణాళికలురూపొందించామని తెలిపారు. ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, గ్రీన్ ఫార్మా, రీసెర్చ్ ఇన్నోవేషన్ రంగాలలో పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అయితే, గతంలో మంత్రిగా పనిచేసిన ఒక నాయకుడు విదేశాలకు వెళ్లి, ఈ ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తూ వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. యువత భవిష్యత్తు కంటే ఒక కుటుంబ ప్రయోజనాలను ముందుకు పెట్టడం సరైంది కాదని ఆయన విమర్శించారు. దేశంలోని ప్రముఖ కంపెనీలను కూడా ఈ ప్రాజెక్ట్ పరిధిలోకి తీసుకువచ్చేలా ప్రణాళికలు ఉన్నాయని, పలు జోన్లుగా అభివృద్ధి చేసి భారీ స్థాయిలో ఉపాధిఅవకాశాలు కల్పించనున్నామని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా రాష్ట్రంలోనే పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. యువతకు అవసరమైన శిక్షణ కూడా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డివైఎస్ఓ రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్ ఎంపి ప్రవీణ్ కుమార్, వివిధ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మల్లు రవి

# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- రైతుల వద్దకే వ్యవసాయ శాస్త్రవేత్తలు
- మట్టి పరీక్షలతో పంటలపై అవగాహన
- ఎంపీ డా. మల్లు రవి

**అచ్చంపేట, మే 23 ప్రభాతవార్త:** రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రైతులకు పంటల మార్పిడి పంటలు వేసేవిధానంపై రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు అనే లక్ష్యంతో రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని రైతు నాయకుడు రేవంత్‌రెడ్డిఅని పార్లమెంటు సభ్యులు డా.మల్లురవి అన్నారు. శనివారం అంబేద్కర్ ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతులకు పంటలపై అవగాహన కల్పించేందుకు 400 మంది సైంటిస్టులతో 1600 గ్రామాలకు వెళ్లి రైతులకు అవగాహన కల్పించడంజరిగిందన్నారు. మట్టి పరీక్షలు నిర్వహించి పంటసాగు విధానాన్ని వివరించారు. అమ్రాబాద్ మండలం పదర గ్రామంలో రైతు వేదిక వద్ద రైతుల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి శాస్త్రవేత్తలతో రైతులకు పలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. అక్కడ కొంతమంది చెంచులను వ్యవసాయ సేద్యంపై సలహాలు అడగగా భూమిలేని కొంత మందిని కౌలుకు తీసుకొని పంట సాగులో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతూ సంతోషంగా కుటుంబ పోషణ చేసుకుంటున్నామన్నారు. రైతు మరణిస్తే వారి భూమిని కుటుంబ సభ్యుల పేరుపైకి మార్చేందుకు ఎలాంటి షరతులు లేకుండా విరాసత్ చేసే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. అన్నం పెట్టే రైతుకు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో గౌరవించే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రజావాణిలో ప్రజల నుండి తీసుకునే సమస్యలు వారంలోగా పరిష్కరించే విధంగా ప్రతి శాఖ అధికారులకు మాట్లాడతామన్నారు. ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ మాట్లాడుతూ మొక్కజొన్న కేంద్రాల వద్ద కొంత ఇబ్బందులు జరుగుతున్నాయని రైతులకు సరిపడే గన్ని బ్యాగులు విషయంలో రవాణా విషయంలో రోడ్ల పాటులను తీర్చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా స్టోరేజీ చేసుకునే గోదాములు లేక కాటన్ మిల్లులు ఇతరత్రా బిల్డింగులు తీసుకొని రైతులకు ఇబ్బందికాకుండా కొనుగోలు ప్రత్యేకంగా జరుగుతుందన్నారు. ఇక్కడ హమాలీల కొరక ఉండడంతో బీహార్ నుంచి హమాలీలను తెప్పించామన్నారు. ఇప్పటికీ 8572 సెంటర్లలో రైతుల నుండి రూ.48 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కలు కొనుగోలు చేయడం జరిగిందని 9,550కోట్ల పేమెంటు రైతులకు అందించడం జరిగింది అన్నారు. దేశ ప్రధాని మోడీ మక్కలను కొనద్దని అమెరికా నుండి రూ. 1200లకు క్వింటాల్ చొప్పున కొంటున్నారు. అదే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ .2400 రైతులకు చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, రామనాథం, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# సమాచారం ఇచ్చి సహకరించండి

- జనగణనపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ప్రచార రథం
- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 23 ప్రభాతవార్త:** జనగణనకు ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు సరైన సమాచారం ఇచ్చి సహకరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కోరారు. జనగణన అన్ని రకాల అభివృద్ధికి ముఖ్యమని, జనగణలో ప్రతి కుటుంబం వారి వివరాలను తెలియజేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జనగణన పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. 2027 జన గణనలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ నెల 11 నుండి ఎన్యుమరేటర్ లుఇంటింటికి వచ్చి జనాభా వివరాలు సేకరణ ప్రారంభించారని, ఇందుకు జిల్లాలోని ప్రజలందరూ సరైన, పూర్తి సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. జనాభా వివరాల సేకరణ కేవలం జనాభా లెక్కలకు ఉద్దేశించి మాత్రమేనని కలెక్టర్ స్పష్టం చేశారు. జనగణనలో ఇండ్లకు సంబంధించిన వివరాలతో పాటు, కుటుంబాల వివరాలు సమర్పించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. జిల్లాలోని ప్రజలందరూ జనగణనకు సహకరించాలని పునరుద్ఘాటించారు. డిఆర్ఓ రామిరెడ్డి, సిపిఓ రవీందర్, జిల్లా అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



వర్షానికి కొట్టుకుపోతున్న మొక్కజొన్న ధాన్యం

# కురిసిన వర్షం.. తడిసిన ధాన్యం

- ఆరుగాలం పంట నీటిపాలయ్యే..
- అరి గోసపడుతున్న రైతన్నలు
- త్వరగా మక్కలు కొనుగోలు చేయాలని రైతుల రోదన

**అచ్చంపేట, మే,23 ప్రభాతవార్త:** ఆరుగాలం కష్టపడి పండించిన పంట కళ్ళముందే నీటి పాలు అవుతుంటే గుండె రోదనతో రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. వ్యవసాయ మార్కెట్‌కు మక్కలు తెచ్చి నెల దాటిన కొనకపోవడం కాంట అయిన బ్యాగులను తరలించడంలో పూర్తిగా ప్రభుత్వం విఫలమైందని రైతులు ఆవేదనతో మాట్లాడుతున్నారు. ఒక పక్క వర్షాలు పడుతుంటే కళ్ళముందే పండించిన పంట నీళ్లలో కొట్టుకపోతుంటే రైతులు విలవిలలాడుతున్నారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలో కురిసిన భారీ వర్షానికి వ్యవసాయ మార్కెట్లో ఆరబోసిన మక్కలు కొట్టుకపోయాయి. అక్కడికి చేరుకున్న రెవెన్యూ అధికారులు పిఎసిఎస్సి అధికారులు, పోలీసు వ్యవస్థ రైతుల పక్షాన ఎంత ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. ప్రత్యామ్నాయంగా –మిగతా4లో..



పంటను కాపాడుకోవడానికి రైతు పడుతున్న కష్టాలు

## యువత క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలి

- గ్రామీణ, పట్టణ యువత ఉత్సాహభరిత భాగస్వామ్యం అభినందనీయం
- జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 23 ప్రభాతవార్త:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా మే 18 నుండి మే 23వ తేదీ వరకు నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన యువత క్రీడోత్సవాలు శనివారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ హాజరై మాట్లాడుతూ యువతలో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం,క్రమశిక్షణ పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రభుత్వం కూడా యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకునేలా క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. క్రీడలు కేవలం వినోదానికి మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, నాయకత్వ లక్షణాల పెంపుకు, సమయపాలన అలవాటు చేసుకోవడానికి దోహద పడతాయని కలెక్టర్ వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్రీడా సంస్కృతి పెరుగుతోందని,ఇది భవిష్యత్తులో మరింత మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఎదగడానికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన యువకులు, యువతులకు జిల్లా కలెక్టర్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. పోటీల్లో విజయం సాధించిన వారిని అభినందిస్తూ,వారి కృషి, పట్టుదల ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. విజయం ఒక్కరోజులో రాదని, నిరంతర సాధన,క్రమశిక్షణ, అంకితభావంతోనే ఉన్నత ఫలితాలు సాధించవచ్చని చెప్పారు.అలాగే పోటీల్లో విజయం సాధించలేకపోయిన వారు నిరుత్సాహానికి గురికావద్దని సూచించారు.ఓటమిని అంతిమంగా భావించకుండా దాన్ని విజయానికి మెట్టుగా తీసుకోవాలని, మరింత కృషి చేసి తదుపరి అవకాశాల్లో తమ ప్రతిభను నిరూపించుకోవాలని యువతకు సూచించారు. ప్రతి పోటీ అనుభవాన్ని భవిష్యత్తు విజయానికి పునాదిగా మార్చుకోవాలని తెలిపారు. జిల్లాకు చెందిన యువత రాష్ట్ర, జాతీయ స్థాయిలో మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించే సామర్థ్యం కలిగి ఉన్నారని, అందుబాటులో ఉన్న క్రీడా సదుపాయాలు, ప్రభుత్వ ప్రోత్సాహక కార్యక్రమాలను వినియోగించుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాకు మంచి పేరు తీసుకురావడంతో పాటు భవిష్యత్తులో క్రీడలను ఉపాధి అవకాశాలుగా కూడా మలచుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా –మిగతా4లో..

# ఉపాధి కూలీలకు కనీస సదుపాయాలు కల్పించాలి


- కూలీల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలి
- ఉదయం 5:30 గంటలకే పనికి హాజరై, ఎండ తీవ్రత పెరిగేలోపు తిరిగి ఇంటికి వెళ్లాలి
- నారాయణపేట జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కలెక్టర్

**నారాయణపేట, మే 23 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండల కేంద్ర సమీపంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉట్కూర్ సమీపంలోని ఫీడర్ ఛానెల్ పనుల వద్దకు వెళ్లిన కలెక్టర్ అక్కడ పనిచేస్తున్న ఉపాధి కూలీలతో మాట్లాడారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలీలు ఉదయం 5:30గంటలకే పనికి హాజరై, ఎండ తీవ్రత పెరిగే లోపు తిరిగి ఇంటికి వెళ్లాలని సూచించారు. రోజువారీ కూలీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కూలీలకు కనీస వసతి సదుపాయాలు కల్పించడంతో పాటు తాగునీరు అందుబాటులో ఉంచాలని, తరచూ నీరు తాగాలని ఏపీవోకు సూచించారు. ఈ సందర్భంగా కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు ఉట్కూర్ పెద్ద గ్రామపంచాయతీ కావడంతో ఉపాధి పనులకు కనీసం 150 మంది కూలీలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఏపీవోను ఆదేశించారు. అలాగే వల్లంపల్లి, బిజ్వార్, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో కూలీల సంఖ్య తక్కువగా ఉందని, సోమవారం నుంచి కూలీల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఓకు సూచించారు. ఉపాధి హామీ పనులు, కూలీల సంఖ్యకు సంబంధించిన రోజువారీ నివేదికను తనకు పంపించాలని డీఆర్‌డీఏ వెంకట్‌రాములును కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉట్కూర్ సర్పంచ్ రేణుకా భరత్, ఎంపీవో, ఏపీవో తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ వాల్యూ అప్డేషన్ వేగవంతం చేయాలి



వీడియో కాన్ఫరెన్స్ తిలకిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల మే23, ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా ఉన్న రెవెన్యూ గ్రామాలలో మార్కెట్ వాల్యూ అప్డేషన్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. హైదరాబాద్ నుండి చీఫ్ కమిషనర్ ల్యాండ్అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్, రెవెన్యూ శాఖ రిజిస్ట్రేషన్ అండ్‌స్టాంప్స్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు అన్ని జిల్లాల కలెక్టర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మార్కెట్ వాల్యూ అప్డేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్ వాల్యూ అప్డేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా భూభారతి ఐజీఆర్ఎస్ పోర్టల్‌లో ఫామ్ 1, 2, 3, 4లకు సంబంధించిన అప్డేషన్ ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని సూచించారు. జీవో నెంబర్ 44 ప్రకారం జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేసి మార్కెట్ వాల్యూ సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. భూలావాదేవీలు, రిజిస్ట్రేషన్ వ్యవస్థలో పారదర్శకత పెంపుతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ ప్రక్రియను సమర్థవంతంగా అమలు –మిగతా4లో..

# యువత లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాలి

- దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం
- గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్



బహుమతులు ప్రదానం చేస్తున్న అదనపు కలెక్టర్ మధుమోహన్

**గద్వాల మే 23, ప్రభాతవార్త:** యువత తమ లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాలని, దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుమోహన్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా నిర్వహిస్తున్న యూత్ వీక్ సెలబ్రేషన్స్ లో చివరి రోజు శనివారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఏ దేశానికైనా యువతే గొప్ప సంపదని, దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలన్నారు. స్వామి వివేకానంద ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం కలిగిన యువత దేశానికి అవసరమని పేర్కొన్నట్లు తెలిపారు. కొంతమంది యువత ఇటీవల డ్రగ్స్ వంటి వ్యసనాలకు బానిసలై తమ జీవితాన్ని అంధకారం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. –మిగతా4లో..

## యువతకు ఉపాధి అవకాశాల కల్పన

- యువత నైపుణ్యాలను పెంపొందించుకుని, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



అపాయింట్మెంట్ ఆర్డర్లను అందజేస్తున్న ఎమ్మెల్యే ,కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, మే23,ప్రభాతవార్త:** ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని, యువత నైపుణ్యాలను పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశమందిరంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికయువజన, క్రీడా వారోత్సవాల సందర్భంగా మే 1వ తేదీన మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు ప్రొవిజనల్ అపాయింట్మెంట్ ఆర్డర్లను అందజేత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్‌సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వనపర్తి జిల్లా నుంచి జాబ్ మేళాలోవివిధ ప్రైవేటు –మిగతా4లో..

## ఇండ్ల గణన ప్రక్రియ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వీసీలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, అధికారులు

**వనపర్తి,మే 23, ప్రభాతవార్త:** జనగణన 2027 లో భాగంగా ఒక్క ఇంటిని కూడా మిస్ చేయకుండా ఇండ్ల గణన ప్రక్రియ నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సెన్సస్-2027 ఇండ్ల గణన ప్రక్రియ పై ఛార్జ్ అధికారులు, అదనపు ఛార్జ్ అధికారులు, సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంఛార్జ్ అధికారులు అందరూ ఎన్యుమరేటర్లతో సమన్వయం చేసుకుంటూ ఇండ్ల గణన ప్రక్రియను –మిగతా4లో..

## పంటల మార్పిడి వల్ల అధిక దిగుబడి

**శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.నవత**



రైతులతో మాట్లాడుతున్న డాక్టర్ ఎన్. నవత

**వీపనగండ్ల మే 23, (ప్రభాతవార్త):** రైతులు పంటల మార్పిడి వల్లనే అధిక దిగుబడులను పొందవచ్చు అని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ నవత అన్నారు. ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖసంయుక్త ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని రైతువేదికలో శనివారం నాడు నిర్వహించారు. ఈకార్యక్రమానికి గ్రామసర్పంచ్ పార్వతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా ఆగ్రోనామీ విభాగానికి చెందిన శాస్త్రవేత్త డా.ఎన్. నవత హాజరయ్యి,హాజరైన రైతులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. అధిక మోతాదులో యూరియా వినియోగించడం వల్ల నేల సారం తగ్గిపోవడంతో పాటు పంటల నాణ్యత కూడా దెబ్బతింటుందని వివరించారు. నేల పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. పంట మార్పిడి విధానాలను పాటించడం ద్వారా నేలలో పోషకాలు సమతుల్యంగా ఉండి, చీడపీడల సమస్యలు తగ్గుతాయని వివరించారు.మార్కెట్‌లో గిరాకీ ఉన్న వరి రకాలను వేయడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అభిలాష్, అభ్యుదయ రైతు ఎస్. రవీందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## రైతుల పొలాల్లో మందు తాగుతున్న వారిపై కేసులు నమోదు చేయాలి



పొలాల్లో మద్యం సేవించి పారవేసిన మద్యం సీసాలు

**నారాయణపేట, మే 23 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలో రైతుల పొలాల్లో మద్యం సేవిస్తున్న వారిపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహా సంబంధిత శాఖల అధికారులను కోరారు. గ్రామాల చుట్టూ ఉన్న రైతుల పొలాల్లో కొందరు మద్యం సేవించి ఖాళీ సీసాలను అక్కడే వదిలేయడం,మరికొందరు సీసాలను పగులగొట్టడం వల్ల రైతులు, వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పొలాల్లో పనులు చేస్తున్న సమయంలో పగిలిపోయిన సీసాల ముక్కలు గుచ్చుకుంటే గాయాలుకావడం, సెప్టిక్ అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు.రైతుపొలాల్లో మద్యం సేవిస్తున్న వారు పట్టుబడితే, వారికి మద్యం సరఫరా చేస్తున్న బెల్ట్‌షాపుల యజమానులపై కూడా కేసులు నమోదుచేయాలని డిమాండ్ చేశారు.అలాగే వైన్స్ షాపుల యజమానులు బెల్ట్ షాపులకు లేదా బయట మద్యం సేవించే వారికి మద్యం విక్రయించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనధికారికంగా నడుస్తున్న బెల్ట్ షాపులను మూసివేస్తేనే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అరికట్టవచ్చని అభిప్రాయపడ్డారు. గ్రామాల్లో మద్యం విక్రయాలు తగ్గితే యువత మద్యానికి బానిస కావడం తగ్గి, కుటుంబాల్లో గొడవలు కూడా తగ్గుతాయని పేర్కొన్నారు. చిన్న వయసులోనే మద్యానికి బానిసై యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటూ కుటుంబాలకు విషాదం మిగులుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## క్షేత్రస్థాయిలో బూతులను పట్టిష్టం చేయాలి

**ఎస్ఐర్ జిల్లా కన్వీనర్ అహన్యరాజు**



సమావేశం లో మాట్లాడుతున్న అహన్యరాజు

**పెబ్బేరు,మే 23 ప్రభాతవార్త :** క్షేత్రస్థాయిలో బూతులను ప్రతిష్ట పరిచి బిఎల్ఎ 2 నియమించుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఇంటలెక్చువల్ కన్వీనర్ ఎస్ఐఆర్ రెండు జిల్లాల కన్వీనర్ అహన్యరాజు పిలుపునిచ్చారు. శనివారం ప్రత్యేక సమగ్ర సవరణ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఇంధనం పొదుపుగా వాడాలని సూచించారు. దేశ ప్రయోజనాలకు సంబంధించిన అంశం ఈ విషయాన్ని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తూచా తప్పకుండా పాటించాలని ఆమె తెలిపారు. వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుస్తుందని జోస్యం చెప్పారు. అందుకోసం క్షేత్రస్థాయిలో బీజేపీని పటిష్టం చేసేందుకు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీయాలన్నారు. బిజెపి పట్టణ అధ్యక్షులు క్రాంతి నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, లీగల్ సెల్ కన్వీనర్ ప్రముఖ న్యాయవాది విజయభాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, పెబ్బేరు మండలాధ్యక్షులు నాగరాజు, వెంకటరామిరెడ్డి, రంగస్వామి, రమేష్ బాబు, రామకృష్ణ రాఘవేందర్, రఘు, శివ, వినోద్ సాగర్, సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోరంబోకు భూమిని పరిశీలించిన తహసీల్దార్



పోరంబోకు భూమిని పరిశీలిస్తున్న తహసిల్దార్

**లింగాల, మే 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అంబటిపల్లి శివారులో గల సర్వే నెంబర్ 471 పోరంబోకు భూమిని లింగాల తహసీల్దార్ వెంకటేష్ శనివారం పరిశీలించారు. అంబట్ పల్లి గ్రామ శివారులో సర్వే నంబర్ 471 పోరంబోకు భూమిని పక్క గ్రామమైన రాయవరం వాసులు అట్టి భూమిని అసైండ్ కమిటీ లేకుండా స్వాధీనం చేసుకుంటున్న క్రమంలో ఈ నెల 21 నాడు ఎంఆర్పిఎస్ నాయకులు మొలకల చిన్న బంగారయ్య ఆధ్వర్యంలో బాబు, అశోక్, మండల బిఎస్పి సినియర్ నాయకులు గిరిబాబు దళితుల సమక్షంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. తమకు అందిన ఫిర్యాదు మేరకు తహసీల్దార్ వెంకటేష్ సమస్యపై దృష్టిసారించి క్షేత్రస్థాయిలో సర్వే నెంబర్ 471 భూమిని ఆర్ఐ ఇందిరా, గ్రామ వీఆర్ఓ శివానంద్, సింగిల్ విండో చైర్మన్ హన్మంత్ రెడ్డి,అంబటి పల్లి గ్రామ ఉపసర్పంచ్ మల్లేష్, బిఅర్ఎస్ పార్టీ గ్రామధ్యక్షులు రాజేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాదవులు గౌడ్, దళితులు చింతకింది వెంకటేష్, గాంధీ, శంకర్, రవిందర్ సమక్షంలో పరిశీలించారు.

## చెక్కులు పంపిణి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



చెక్కులను పంపిణి చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**గద్వాల మే23,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. టిజిఎస్‌జిడిసిఎఫ్‌ఎల్ చైర్‌పర్సన్, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య ఆదేశాల మేరకు శనివారం గద్వాలలోని ఆమె క్యాంప్ ఆఫీస్‌లో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చుల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరైన మొత్తం రూ. 2,30,670/ విలువగల సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... పేద ప్రజల ఆరోగ్య భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్నదే సరిత తిరుపతయ్య ముఖ్య ఉద్దేశం అని, నియోజకవర్గంలో వైద్య సహాయం అవసరమైన పేదలు ఎవరైనా ఉంటే, వారిని ఆదుకోవడానికి క్యాంప్ కార్యాలయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజల సమస్యల పరిష్కారానికి, నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రటరీ శెట్టి, ఆత్మకూరు లక్ష్మన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు అల్వాల రాజశేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, గద్వాల మండలం అధ్యక్షులు రఘు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు కష్టాలు తీరేనా..

**ప్రజల ఆవేదన.... వ్యాపారుల గోడు**

**చర్యలు తీసుకుంటున్నాం : విద్యుత్ ఏఈ రామకృష్ణ**



మంత్రి వాకిటి శ్రీహరి భూమి పూజ చేయగా నిర్మాణ దశలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ (ఫైల్)

**మక్తల్ టౌన్, మే 23 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలో గత రెండు నెలలుగా తీవ్ర విద్యుత్ సమస్యను ఎదుర్కొంటోంది. అప్రకటిత కోతలు, లోవోల్టేజ్ సమస్యతో ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, అధికారులు మాత్రం సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నారు. పట్టణం లోని జిరాక్స్ షాపులు దుకాణదారులు మాట్లాడుతూ ఈ మధ్య కరెంటు సరిగా ఉండడం లేదని అంటున్నారు. జనరేటర్ పెడితే రోజుకు 500 డీజిల్ ఖర్చు వస్తుందని వాపోయారు. ఫ్రిజ్‌లు ఉన్న కిరాణా షాపుల్లో కూల్ డ్రింక్స్, పాలు , పెరుగు,ప్యాకెట్లు వంటివి కరెంటు సరిగా లేకపోవడం వలన పాడవుతున్నాయని అలాగే వెల్డింగ్, కార్పెంటర్ పనులకు పూర్తిగా అంతరాయం ఏర్పడుతుందనీ దుకాణదారులు అంటున్నారు. పిల్లలు చదువుకోవడానికి రాత్రిపూట కొవ్వొత్తులు వెలిగించాల్సి వస్తోంది అని ఆవేదన వ్యక్తం చేశారు. మక్తల్ విద్యుత్ శాఖ ఏఈ రామకృష్ణ వివరణ ఇస్తూ ప్రజల ఇబ్బందిని మేము అర్థం చేసుకున్నాం. సమస్యకు ప్రధాన కారణాలు ఓవర్‌లోడ్ భారం మక్తల్ 33/11కేవీ సబ్‌స్టేషన్‌పై లోడ్ 150% పెరిగిందనీ ఉన్న 5 ఏంవిఎ ట్రాన్స్‌ఫార్మర్ సరిపోక లైన్‌ట్రిప్ అవుతుందని అన్నారు. కొత్తగా 8ఎంవీఎ ట్రాన్స్‌ఫార్మర్ పనులు 50% పూర్తయ్యాయి. టెస్టింగ్ అయ్యాక నెల రోజుల్లో ఎనర్జైజ్ చేస్తాం. దీంతో లోవోల్టేజ్, కోతల సమస్య 80% తీరుతుందనీ తెలియజేశారు. సిబ్బంది కొరత కూడా ఉందని నలుగురు లైన్మెన్లు ఉండాల్సిన చోట ఒకరు మాత్రమే పని చేస్తుండడంతో తీవ్ర ఇబ్బంది ఎదురవుతుందని అన్నారు. ప్రస్తుతానికి వైర్ల కింద చెట్ల కొమ్మలను లైన్ తీసుకొని క్లియర్ చేస్తున్న ప్రయత్నంలో భాగంగా కరెంటు కొరత ఏర్పడుతుందని తెలియజేశారు. గతంలో మక్తల్ పట్టణంలో విద్యుత్ సమస్య తీర్చడం కొరకు మంత్రి వాకిటి శ్రీహరి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ కొరకు భూమి పూజ చేయడం జరిగింది. అది అందుబాటులోకి వస్తే వెంటనే పరిస్థితి మెరుగుపడుతుంది. అప్పటివరకు తప్పనిసరి మెయింటెనెన్స్‌కు మాత్రమే సప్లై ఆపుతాం. ముందుగా సమాచారం ఇచ్చే ప్రయత్నం చేస్తా చేస్తామని విద్యుత్తు సంబంధిత అధికారి తెలియజేశారు. ఈ పనులు దాదాపు 60% పూర్తయ్యాయని కొత్త ట్రాన్స్ ఇన్‌స్టాలేషన్ చివరి దశలో ఉందని తెలియజేశారు. సకాలంలో పనులు జరిగితే మరో రెండు వారాల్లో మక్తల్‌కు విద్యుత్ కష్టాలు తీరే అవకాశం ఉందని తెలియజేశారు. పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు ఉపశమనం కలిగిస్తారా లేదా అనేది వేచి చూడాలి. లేకుంటే ప్రజలు ఆందోళన బాట పడతామని హెచ్చరిస్తున్నారు.

## లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా తంగిడి నాగరాజు

**2026, 2027 సంవత్సరానికి నూతన కార్యవర్గం ఎంపిక**

**సెక్రటరీగా లయన్ ఎస్.రమేశ్ రావు**

**కోశాధికారిగా లయన్ బి.అంబాదాస్ రావు**




లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం సభ్యులు

**మక్తల్ టౌన్, మే 23 ప్రభాతవార్త :** లయన్స్ క్లబ్ మక్తల్ బీమా నూతన అధ్యక్షుడిగా తంగిడి నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జరిగిన ఎన్నికలో పాస్ట్ రీజియన్ చైర్మన్‌లయన్ ఎస్.రమేశ్ రావు ఎన్నికల అధికారి గా వ్యవహరించగా, సభ్యులు అందరూ కలిసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2026,27 సంవత్సరానికి గాను లయన్స్ క్లబ్ మఖ్తల్ భీమా నూతన అధ్యక్షుడిగా తంగిడి నాగరాజు, సెక్రటరీగా రమేశ్ రావు, కోశాధికారిగా బి.అంబాదాస్ రావు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సభ్యులందరూ నూతన కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. డిస్ట్రిక్ట్ 320ఏ లో మఖ్తల్ లయన్స్ క్లబ్ కు ప్రత్యేక స్థానం ఉందని, సేవా కార్యక్రమాల్లో రాష్ట్రం లోనే ముందంజలో ఉన్న అతి కొద్ది లయన్స్ క్లబ్ లలో మఖ్తల్ క్లబ్ కూడా ఉందని, ఇదే సాంప్రదాయాన్ని నూతన కమిటీ కూడా కొనసాగించాలని కోరారు. అనంతరం 2025,26 కమిటీ ప్రస్తుత అధ్యక్షుడు సత్యాంజనేయులు, సెక్రటరీ అంజన్ కుమార్, కోశాధికారి ఆడెం సత్యనారాయణ నూతన కమిటీ కి శుభాకాంక్షలు తెలిపి, అతి త్వరలో ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఏర్పాటు చేసి, బాధ్యతలు అప్పగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాస్ట్ రీజియన్ చైర్మన్ డా. శ్రీరామ్, సీనియర్ సభ్యులు బి.కొండయ్య, కోళ్ల వెంకటేష్, అనుగొండ శ్రీనివాస్, గవినోళ్ల జైపాల్ రెడ్డి, ప్రోగ్రాం చైర్మన్ మణికంఠ గౌడ్, సభ్యులు సుకన్య శేఖర్, సాయి జ్యోతి వెంకటయ్య, వట్టం రతన్ కుమార్ గుప్తా, కిరణ్, అశోక్, పాపిరెడ్డి, రఘురాం, అరుణ టీచర్, సుజాత టీచర్, జయశ్రీ టీచర్, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద చెంచులకు నిత్యవసర సరుకులు పంపిణీ



నిత్యవసర సరుకులు అందజేస్తున్న దృశ్యం

**లింగాల,మే 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నల్లమల అడవి ప్రాంతంలో గల ఎర్రపెంటలో ఏఫికోర్ సంస్థ ఆధ్వర్యంలో చెంచు గిరిజనులైన అనాధలకు,ఒంటరి స్త్రీలకు, దివ్యాంగులకు, వృద్ధులకు, తల్లీ,తండ్రి లేని పిల్లలకు అమెజాన్ కంపెనీ సహకారంతో నిర్యవసర సరుకులను పంపిణీ చేశారు. శనివారం ఎర్రపెంటలో జరిగిన కార్యక్రమంలో బియ్యం, కందిపప్పు,గోధుమపిండి, పసుపు,కారం,మినుమ్ పప్పు తదితర వాటిని 30 కుటుంబాలకు ఇచ్చారు.ఈ సందర్భంగా ఎఫికోర్ సంస్థ ప్రాజెక్టు అధికారి లక్ష్మయ్య మాట్లాడుతూ నాగరిక జీవనానికి దూరంగా ఉన్న అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. చెంచు గిరిజనులకు తమ సంస్థ అండగా నిలుస్తుందని మొదటి సంవత్సరం పూర్తిగా ఏమి లేనివారికి నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగిందని రెండవ సంవత్సరం నుండి అన్ని కుటుంబలా వారికీ ఇస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫీకోర్ సంస్థ ప్రాజెక్ట్ అధికారి, లక్ష్మయ్య, కాట్రాజు సూర్య, ఎర్రపెంట వార్డు మెంబర్ బల్మూరి స్వప్న , పద్మన్న పల్లి సిమార్ట్ సిఒ కాట్రాజు శివనందు, (తిరుమల తిరుపతి దేవస్థానం) అచ్చంపేట నల్లమల వికాస తరం గిణి మెంబెర్ కాట్రాజు గోవిందు, లింగాల చెంచు, మహిళా మం డల సమాఖ్య ఎర్రపెంట విఓఏ కుమారి కాట్రాజు తులసి, గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు న్యాయ విజ్ఞాన సదస్సు



ఉపాధి కూలీలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**మక్తల్ టౌన్, మే 23 ప్రభాతవార్త :** మక్తల్ మండల గొల్లపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు న్యాయ విజ్ఞాన సదస్సు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ప్రతినిధులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.చట్టపరమైన హక్కులు, ఉచిత న్యాయ సహాయంపై అవగాహన వంటి అంశాలను ఉపాధి కూలీలకు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో గోలపల్లి గ్రామంలో గొల్లపల్లి నారాయణ గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి కూలీల మహిళలకు అవగాహన కల్పించారు. భారత ప్రభుత్వం 2012లో పోక్సో చట్టం తీసుకరావడం జరిగినదనీ ఫోక్సో చట్టం ప్రకారం 18సంలోపు బాలికలపై(బాలురు )పోనోగ్రాఫి ద్వారా గానీ వెలికి చేష్టల ద్వారా గాని 18సం లోపు బాలికలకు సంబంధించి ఫొటో తీసిన లైంగిక వేధింపులకు పాల్పడిన బాధిత బాలికలు, బాధిత కుటుంబాలు స్వయంగా ముందుకు వచ్చి అలాంటి వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని కూలీలకు అవగాహన కల్పించారు. అలా చేసిన ఎడల వారు చట్టరీత్యా శిక్షార్హులని తెలిపారు. బాలికలపై దాడి అంచనాను బట్టి మరణశిక్ష కూడా పడే అవకాశం ఉందన్నారు.కావున ప్రతి ఒక్కరు చట్టం గురించి తెలుసుకొని అవగాహనా కల్గి ఉండాలని, అందరు చదువుకోవాలని తెలియజేశారు. కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శి వెంకటమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

## పిడుగు పడి రెండు పశువులు మృతి



పిడుగుపడి మృతి చెందిన పశువులు

**అచ్చంపేట, మే,23ప్రభాతవార్త:** అచ్చంపేట మండలంలోని బుడ్డ తాండలో విషాద ఘటన చోటుచేసుకుంది. గిరిజన రైతు మోత్యకు చెందిన రెండు పశువులు పిడుగు పడి మృతి చెందాయి. శనివారం సాయంత్రం కురిసిన అకాల వర్షం సమయంలో వ్యవసాయ పొలంలో చెట్టుకు కట్టేసి ఉన్న పశువులపై ఒక్కసారిగా పిడుగు పడటంతో అవి అక్కడికక్కడే మృతి చెందాయి. వ్యవసాయం కోసం ఇటీవలే రూ.1.10 లక్షల వ్యయంతో రెండు పశువులను కొనుగోలు చేసినట్లు రైతు తెలిపాడు. అప్పు చేసి పశువులను కొనుగోలు చేశానని, అనుకోకుండా పిడుగు పడి అవి మృతి చెందడంతో తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. ఇక వ్యవసాయం ఎలా చేయాలో అర్థం కావడం లేదని కన్నీటి పర్యంతమయ్యాడు.ప్రభుత్వం స్పందించి తనను ఆదుకోవాలని, నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని రైతు మోత్య వేడుకున్నాడు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం

**మద్దూర్, మే 23 ప్రభాతవార్త ;** మద్దూర్ మండలంలోని పెదిరిపాడు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో"రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రవేత్త కృష్ణ చైతన్య, మండల వ్యవసాయ అధికారి ఎ. ప్రవీణ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్ రైతులకు శాస్త్రీయ వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా భూమి ఆరోగ్యాన్ని కాపాడేందుకు రైతులు మట్టి పరీక్షలు చేయించుకొని సాయిల్ హెల్త్ కార్డు ఆధారంగా ఎరువులు వినియోగించాలని సూచించారు. యూరియా అధిక వినియోగాన్ని తగ్గించి నానో యూరియా వాడకం పెంచితే సాగు ఖర్చులు తగ్గడంతో పాటు దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే పంటల వారిగా ఎరువుల నిర్వహణ, సూక్ష్మ పోషకాల వినియోగం, నీటి యాజమాన్యంపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని వ్యవసాయ సంబంధిత సమస్యలపై సలహాలు పొందారు.

## రామక్రిష్ణ కుటుంబానికి ఆర్థిక సాయం

**అందజేసిన జమ్ములమడుగు సేవాసమితి సభ్యులు**



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**వడ్డేపల్లి,మే 23 ప్రభాతవార్త :** జమ్ములమడుగు కాలనీలో గత రెండు రోజుల క్రితం మరణించిన మంగలి రామకృష్ణ కుటుంబానికి రూ.9500ల ఆర్థిక సహాయాన్ని మానవతా దృక్పథంతో జమ్ములమడుగు సేవా సమితి సభ్యులు అందజేశారు. కుటుంబానికి పెద్దగా ఉన్నటువంటి మంగళ రామకృష్ణ మరణంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. విషయం తెలుసుకున్న జమ్ములమడుగు సేవా సమితి సభ్యులు రూ.9500 నగదును శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ ఆర్థిక సాయం ద్వారా ఆ కుటుంబానికి కొంత మేర భరోసా లభిస్తుందని జమ్ములమడుగు సేవా సమితి సభ్యులు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ వారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జమ్ములమడుగు సేవాసమితి ఫౌండర్ కాశపోగు రాజశేఖర్ మాదిగ, ఆర్. జకరన్న, హెచ్.సురేష్ బాబు, ఫైవ్ స్టార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జి.దేవేందర్

**గోపాల్‌పేట,మే23 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో శనివారం రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జి.దేవేందర్ మాట్లాడుతూ రైతులు పండించిన వరి, మొక్కజొన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జి.దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.మహేష్ ఉన్నారు.

## గాలివాన వడగండ్ల బీభత్సంతో నేలకొరిగిన వరి పంట

**ఇళ్లపై విరిగిపడ్డ విద్యుత్ స్తంభాలు,చెట్లు**

**నేలకొరిగిన వరి పంటలు, రైతుల్లో ఆవేదన**

**పశువుల షెడ్లు,ఇంటిపై కప్పులు**

**ఎగిరిపోయి భయాందోళనలో గ్రామస్తులు**







నేలకొరిగిన చెట్లు

**నవాబుపేట, మే 23 ప్రభాతవార్త :** ఈదురు గాలులు గాలివాన వడగండ్ల ఉరుములు మెరుపుల వర్షంతో విద్యుత్ స్తంభాలు చెట్లు విరిగిపోయి ఇండ్లపైన పడ్డాయి. చెట్లు నెలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు విరిగి పడటంతో విద్యుత్ తీగలు చెల్లాచెదురుగా పడిపోయాయి. శనివారం సాయంత్రం దాదాపు 5 గంటల సమయంలో అకస్మాత్తుగా వచ్చిన గాలివాన దొడ్డిపల్లి, కూచూరు లో బీభత్సం సృష్టించింది. విద్యుత్‌కు అంతరాయం కలిగింది. దొడ్డిపల్లి గ్రామంలోని పశువుల షెడ్లు ఇంటి పైకప్పులు ఎగిరిపోయాయి. దీంతో అక్కడి గ్రామస్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. విద్యుత్ అధికారులు సమయానికి స్పందించి చర్యలు చేపట్టారు. వడగండ్ల గాలి వాన భీభత్సానికి కూచూరు గ్రామంలో పిట్టల శ్రీనివాస ఇంటిపైన గ్రామంలో రెండు మూడు స్తంభాలు విరిగిపడ్డాయి. దొడ్డిపల్లి గ్రామంలో నాలుగైదు స్తంభాలు విరిగి పడటంతో గ్రామస్తులు ప్రజలు భయాందోళనకు గురయ్యారు.ఆరుగాలం కష్టపడి పండించివరి పంట దిగుబడి వస్తుందని ఆశించిన రైతులకు గాలి వానతో కూడిన వడగళ్ల వాన పడి తీవ్ర నిరాశకు గురిచేసిందని రైతులు వాపోతున్నారు. చేతికి వచ్చిన పంట నేల పాలైంది. కురిసిన అకాల వర్షానికి వరి పంటలు దాదాపు 40 శాతం పంటలు వరి గింజలు భారీ వర్షానికి రాలిపోయి నేలకొరగడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవిలో బోరు బావుల్లో నీటి మట్టం తగ్గడంతో రాత్రి పగలు తేడా లేకుండా కష్టపడి పంటను కాపాడుకుంటే ఈ వర్షం పంట నాశనం చేసిందని రైతులు వాపోయారు. అధికారులు నష్టపోయిన పంటను పరిశీలించి పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు. ప్రమాదవశాత్తు ఎవరికి కూడా ఏ అపాయం జరగకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.



ఇంటి పై కప్పులు ఎగిరిపోయిన దృశ్యం

## చింతలదిన్నెలో ఉపాధి హామీ పనుల పరిశీలన

**మద్దూరు, మే 23 ప్రభాతవార్త :** మద్దూర్ మండలం చింతలదిన్నె గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో రామన్న, మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్, ఏపీఓ నాగరాజు పరిశీలించారు. పనుల పురోగతి, కూలీల హాజరు, వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కార్మికులకు అవగాహన కల్పించారు. తీవ్ర ఎండల నేపథ్యంలో ఉదయం వేళల్లోనే పనులకు హాజరై మధ్యాహ్నపు ఎండకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. డీహైడ్రేషన్ సమస్యలు తలెత్తకుండా ఒఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసి, తగినంత నీరు సేవించాలని తెలిపారు. చెరువుల మట్టిని వ్యవసాయ భూములకు తరలించడం వల్ల నేలలో సేంద్రియ కార్బన్ శాతం పెరిగి భూమి సారవంతం అవుతుందని, దీని ద్వారా పంట దిగుబడులు మెరుగుపడి రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం కలుగుతుందని వ్యవసాయ అధికారి వివరించారు.


ఉపాధి పనులను పరిశీలిస్తున్న అధికారులు

## వేలం పాటను ఆపాలని సర్పంచ్‌కి వినతి

**రాజాపూర్, మే 23 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఉన్న ఉన్ని సహకార సంఘానికి సం బంధించి అధ్యక్ష, కార్యదర్శులు, సంఘం డైరెక్టర్లు లోన్ తీసుకోవడంతో అవి కట్టలేకపోవడంతో చివరికి వేలంపాటకు వచ్చిందని తమకు కొంచెం సమయం ఇస్తే వాటిని తాము కడతామని, వేలంపాటను ఆపేందుకు సర్పంచ్ కృషి చేయాలని కోరుతూ శనివారం రాజాపూర్ గ్రామ సర్పంచ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు కావలి రామకృష్ణకు ఉన్ని సహకార సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కావలి రామకృష్ణ మాట్లాడుతూ వేలం పాటను ఆపే విధంగా తన వంతు కృషి చేస్తానని, ఉన్ని సంఘం సభ్యులు అందరూ ఏకమై డబ్బులు కట్టేందుకు సిద్ధం కావాలని, వేలంపాట వేయకుండా వారికి కొంచెం సమయం కోరుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉన్ని సహకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


వేలం పాటను ఆపాలని వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## నేడు హిందు సమ్మేళనం

**వెల్దండ, మే 23 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని కోట మైసమ్మ ఆలయం వద్ద ఆదివారం హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు విశ్వ హిందు పరిషత్తు బాధ్యులు మాజీ ఎంపీటీసీ చిందం కృష్ణయ్య, అధ్యక్షులు బొమ్మిశెట్టి కుమారప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ దేశానికి హిందూ ధర్మం హిందూ సంస్కృతి హిందూ సమాజం అట్టి హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలబెట్టే సంకల్పంలో భాగంగా ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు. ముఖ్య అతిథులు శ్రీశ్రీశ్రీ రాధా మనోహర్ దాస్ స్వామీజీ, శివ కృష్ణ స్వామి, పూర్ణానంద శర్మ విచ్చేస్తున్నారని వీరితోపాటు పలువురు హిందూ బంధువులు పాల్గొంటారన్నారు.

## ముంపు రైతులకు నష్టపరిహారం

**కృతజ్ఞతలు తెలియజేసిన మండల నాయకులు**

**ఖిల్లా గణపురం మే 23, ప్రభాతవార్త;** మండల కేంద్రంలోని ఘనప సముద్రం ముంపు రైతులకు శనివారం 42 కోట్ల 13 లక్షల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. 318 ఎకరాలకు గాను ఒక్కో ఎకరాకు 12 లక్షల 60 వేల చొప్పున నిధులు మంజూరయ్యాయని నిధుల మంజూరుకు కృషిచేసిన వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డితో పాటు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామన్నారు. ఇస్తా సందర్భంగా స్థానిక బస్టాండ్ ఆవరణలో ముఖ్య మంత్రి తో పాటు ఎమ్మెల్యే మేఘారెడ్డి చిత్రపటానికి మండల కాంగ్రెస్నాయకుల ఆధ్వర్యంలో రైతులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిసిసి ఉపాధ్యక్షులు సాయిచరణ్ రెడ్డి, విజయ్, కుమార్యామా రాజు, గంజాయి రమేష్, ఆగారం ప్రకాష్, బండారు యాదగిరి, పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## శంకరమ్మ పేట గ్రామంలో కొబ్బరి చెట్టుపై పిడుగు

**మదనాపురం, మే 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని శంకరమ్మ పేట గ్రామంలో శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షం సమయంలో పిడుగు పడిన ఘటన చోటు చేసుకుంది. గ్రామంలోని సురేష్ ఇంటి ముందు కొబ్బరి చెట్టుపై ఒక్కసారిగా పిడుగు పడటంతో పెద్ద శబ్దం వినిపించి స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పిడుగు ప్రభావంతో కొబ్బరి చెట్టు కొంత భాగం దెబ్బతినగా, సమీప ప్రాంతంలో ఉన్న ప్రజలు అప్రమత్త మయ్యారు. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగలేదని గ్రామస్తులు తెలిపారు. వర్షాకాలంలో ఉరుములు, మెరుపులు ఎక్కువగా ఉండే నేపథ్యంలో ప్రజలు చెట్ల కింద నిలబడకుండా, బహిరంగ ప్రదేశాల్లో జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.


కొబ్బరిచెట్టుపై పిడుగు పడడంతో చెట్టు కాలిపోతున్న దృశ్యం

## 11వ వార్డులో కొత్త నల్లా కనెక్షన్ల ప్రారంభం

**నారాయణపేట, మే 23 ప్రభాతవార్త :** నారాయణ పేట పట్టణ మున్సిపాలిటీలోని 11వ వార్డులో కొత్త నల్లా కనెక్షన్ల ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శ్వేత సత్యయాదవ్, వార్డు కౌన్సిలర్ భగ్యవతి మల్లేష్, కౌన్సిలర్ రాము, కమిషనర్, ఇంజినీర్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త నల్లా కనెక్షన్ల ఏర్పాటుపై వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న తాగునీటి సౌకర్యం అందుబాటులో కి రావడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధులు, అధికారులకు కృతజ్ఞతలు తెలి పారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.


కొత్త నల్లా కనెక్షన్లను ప్రారంభిస్తున్న దృశ్య

## భూత్పూర్‌లో రుద్రతో తనిఖీలు

**- పాన్‌షాపులు,ట్రాన్స్‌పోర్టులు,వస్తువుల లావాదేవీ కేంద్రాల వద్ద..**

**భూత్పూర్ పోలీసుల విస్తృతస్థాయి పరిశీలనలు,తనిఖీలు**

**భూత్పూర్, మే 23, ప్రభాతవార్త :** నకిలీ వస్తువులు, మత్తు పదార్థాలు, ప్రాణాంతకమైన వస్తువుల లావాదేవీల వంటివాటిని కనిపెట్టేందుకు పోలీస్‌శాఖ లో శిక్షణ పొందిన 'రుద్ర' జాగిలంతో శనివారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో డీఎస్‌సీఆర్బీ డీఎస్పీ రమణారెడ్డి, భూత్పూర్ పోలీస్ సీఐ రామకృష్ణ, ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతస్థాయి తనిఖీ లు చేపట్టారు. భూత్పూర్ చౌరస్తాలోని పలు పాన్‌షాపులు, ట్రాన్స్‌పోర్టు సెంటర్లు, బడ్డీకొట్లు, కిరాణా కొట్లు, పాన్ తంబాఖు వంటి పదార్థాల విక్రయ కేంద్రాల వద్ద రుద్రతో తనిఖీలు నిర్వహించా రు. ముఖ్యంగా మత్తుపదార్థులు, గడువుతీరిన మందులు, సరఫరా చేసే లావాదేవీల కేంద్రాల వద్ద తనిఖీలు నిర్వహించారు. చిన్నపిల్లలు తినే చాకోలేట్స్, బన్నులు వంటి తినుబండారాలు విక్రయించే కేంద్రాలలోను విస్తృతంగా తనిఖీలు చేశారు.


సెంటర్‌ను తనిఖీ చేసునతన్న పోలీసులు

# ధాన్యం నాణ్యత పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**-రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి....**

**-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 23 ప్రభాతవార్త: రైతులు పండించిన ప్రతి గింజకు సరైన విలువ దక్కేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని, రైతులు తీసుకొచ్చే ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కొనుగోలు చేసి, తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను పరిశీలించి పారదర్శకంగా నమోదు చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సూచించారు. శనివారం సాయంత్రం తాడూరు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ రైస్ మిల్లు, మేడిపూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆకస్మికంగా సందర్శించి వరి ధాన్యం నిల్వ సామర్థ్యం, కొనుగోలు ప్రక్రియలను కలెక్టర్ పరిశీలించారు.


రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎలా నిల్వ చేస్తున్నారో, గిడ్డంగుల సామర్థ్యం ఎంత ఉందో, ధాన్యం నాణ్యత పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిల్లు సామర్థ్యం 8వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం అందించడం జరుగుతుందని, ప్రతిరోజు సీఎంఆర్ రైస్ మూడు ఏసీకేలు ప్రభుత్వానికి అందించాల్సి ఉంటుందని సివిల్ సప్లై అధికారి కలెక్టర్‌కు వివరించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ధాన్యం అమ్మకానికి వచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తాగునీరు, నీడ, కూర్చునే సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. రైస్ మిల్లులో నిల్వ ఉంచిన వరి ధాన్యం రాశులను పరిశీలించిన కలెక్టర్, ధాన్యం తడవకుండా మరియు నాణ్యత దెబ్బతినకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిల్వ గిడ్డంగుల పరిశుభ్రత, రక్షణ చర్యలు, రవాణా సౌకర్యాలపై కూడా సమీక్ష నిర్వహించారు. రైతుల నుండి వచ్చిన ధాన్యాన్ని వేగంగా మిల్లింగ్ ప్రక్రియకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని మిల్లర్లకు సూచించారు. రైతులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారి సమస్యలను తెలుసుకుని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు చోటుచేసుకోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని, రైతులు కూడా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రెవిన్యూ అమరేందర్, సివిల్ సప్లై అధికారి నరసింహారావు డీఎం సివిల్ సప్లై రాజేందర్, వ్యవసాయ శాఖ అధికారులు, పౌర సరఫరాల శాఖ సిబ్బంది, రైస్ మిల్ నిర్వాహకులు మరియు రైతులు ఉన్నారు.

# పాలమూరు బిడ్డ ప్రభంజనం

**పాలిసెట్ లో అపూర్వ విజయం**

**రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు**

**అభినందించిన పాఠశాల యాజమాన్యం**

**మహబూబ్‌నగర్, మే 23 ప్రభాతవార్త :** పాలీసెట్ ఫలితాల్లో పాలమూరు బిడ్డ ప్రభంజనం సృష్టించింది. 2026 పాలీసెట్ పరీక్షలో మహబూబ్ నగర్ విద్యార్థిని కోట్ల అపూర్వ అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. తెలంగాణ రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించి సత్తా చాటింది. ఈ పరీక్షలో 120 మార్కులకు గాను 120 మార్కులు సాధించింది. తల్లిదండ్రులు కోట్ల మురళీధర్, కోట్ల శ్రీలత హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఉన్నత విశ్వవిద్యాలయాల్లో చదవాలనే లక్ష్యం చేరుకుంటుందని అభిలషించారు.

**పదో తరగతిలో 582 మార్కులు...**

మహబూబ్‌నగర్‌లో పంచవటి విద్యాలయంలో విద్యా భాష్యం పూర్తి చేసింది. పదవ తరగతి వార్షిక ఫలితాల్లోనూ 582 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. తెలుగు లాంగ్వేజ్‌లోనే 91 మార్కులు రావడంతో తొమ్మిది మార్కులు అదే సబ్జెక్టులో కోల్పోయిందని కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో రాష్ట్ర స్థాయిలో ర్యాంకు మిస్సయిందని అపూర్వ పేర్కొన్నది.

**టార్గెట్ సివిల్స్..** సివిల్స్‌లో రాణించడమే తన లక్ష్యంగా అపూర్వ పేర్కొన్నది. సివి ల్స్‌లో రాణించి ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్నత స్థాయిలో ఉండి ప్రజలకు సేవ చేయాలనే తన లక్ష్యం అని, అందుకు పక్కా ప్రణాళికతోనే తమ కూతురు చదువుతుందని తండ్రి మురళీధర్ పేర్కొన్నారు. రోజుకు 12 నుంచి 14 గంటలు చదువుతుందని, ఎప్పటికప్పుడు డౌట్సు క్లారిఫై చేసుకుంటూ ఆన్‌లైన్‌లో చూసుకుంటూ తాను సొంతంగానే చదువుకుంటుందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు.


తల్లిదండ్రులతో అపూర్వ


అపూర్వ (ఫైల్)

# యువత సనాతన ధర్మం పట్ల అవగాహన పెంచుకోవాలి

**దేవరకద్ర, మే 23 ప్రభాతవార్త:** యువత సనాతన ధర్మం పట్ల అవగాహన పెంచుకుని దేశాభివృద్ధికి తోడ్పడాలని ప్రముఖ వక్తలు శంకర్ స్వామీజీ, మౌనిక సుంకర సూచించారు. దేవరకద్ర మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్ లో నిర్వహించిన హిందూ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ హిందూ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత నైతిక విలువలు పెంపొందిం చుకోవాలని పిలుపునిచ్చారు. సనాతన ధర్మం మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు మూల స్తంభమని, ప్రతి ఒక్కరు సనాతన ధర్మం పట్ల నైతిక విలువలు పెంపొందించుకోవాలని యువతలో ఆధ్యాత్మిక భావనలు పెద్దల పట్ల గౌరవం సమాజసేవ దృక్పథం, ధార్మిక కార్యక్రమాలు ఎంతో దోహద పడతాయని తెలిపారు. సనాతన ధర్మం శాంతి సహనం మానవత్వాన్ని బోధిస్తుందని భావితరాలకు భారతీయ సంస్కృతిని పరిచయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. అనంతరం హిందూ సమ్మేళనం కార్యక్రమంలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సాంప్రదాయ దుస్తులను చిన్నారులు చేసిన నృత్యాలు సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు చిన్నారుల ప్రతిభను కొనియాడుతూ ఇలాంటి కార్యక్రమాలు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు చేరవేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


హిందూ సమ్మేళనానికి హాజరైన ప్రముఖులు


హాజరైన హిందు బంధుజనం

# గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలి : వెంకట్రామిరెడ్డి

**నారాయణపేట, మే 23 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా ఉట్కూరు మండలంలోని అన్ని గ్రామాలకు తక్షణమే రోడ్డు సౌకర్యం కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి డిమాండ్ చేశారు. ఎర్గట్‌పల్లె, తిప్పరస్పల్లి, బాపూర్, ఓబులాపూర్ గ్రామాల్లో కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25న నారాయణపేట జిల్లా వ్యాప్తంగా నిర్వహించే "బైక్ యాత్ర"ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రైతులు, కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. మక్తల్ నారాయణపేట ప్రధాన రహదారిని తక్షణమే నాలుగు లేన్లుగా విస్తరించాలని డిమాండ్ చేశారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై ప్రమాదాలు నివారించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉట్కూరు మండలంలోని అన్ని గ్రామాలకు బీటీ రోడ్లు నిర్మించాలని కోరారు. రాకపోకలకు ఇబ్బందిగా మారిన గ్రామీణ రహదారులను యుద్ధప్రాతిపదికన పునర్నిర్మించాలని పేర్కొన్నారు. అధికారులు గ్రామాల్లో పర్యటించి రోడ్ల పరిస్థితిపై నివేదిక సమర్పించాలని సూచించారు . రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే వరకు సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్, కోటి సుభాష్, మొట్కర్ మోహన్ రెడ్డి, నాసిర్ ఖాన్, ఇబాదూర్ రెహమాన్, షబ్బు, జగదీష్, సమీ, చక్రపాణి, అశోక్, హనుమంతు, వెంకటప్ప, నరసింహులు, సంజప్ప సీపీఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**గద్వాల మే 23, ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని టాస్క్ ఫోర్స్ డిఎస్పి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి టాస్క్ ఫోర్స్ అధికారులు జిల్లా పౌరసరఫరల శాఖ అధికారులతో కలిసి గద్వాల మండలం చెనుగోనుపల్లి, నది అగ్రహారం, వెంకంపేట, అనంతపురం, ఎర్రవల్లి మండలం కొండేరు, తిమ్మాపురం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షం పడే సూచనలు ఉన్నందున ఆరబెట్టిన ధాన్యం తేమ శాతను పరిశీలించి ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని సంబంధిత కేంద్రం ఇన్చార్జీలకు సూచించారు. అదే విధంగా రైతులకు సకాలంలో డబ్బులు జమ అయ్యేలా ఓపిఎంఎస్‌ను ఆన్లైన్లో త్వరగా ఎంటర్ చేయాలని ఆదేశించారు. అలాగే గన్ని సంచులు కొరత లేకుండా చూడాలన్నారు. ఈ పర్యటనలో టాస్కోర్స్ సిఐ పందరి, ఎస్సై వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ డీటీ ప్రశాంత్, తదితరులు ఉన్నారు.


కొనుగోలు కేంద్రం దగ్గర రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

## ఎమ్మెల్యేని కలిసిన నూతన ఎస్సై


ఎమ్మెల్యేను కలిసిన గోపాల్ పేట్ నూతన ఎస్సై శశిధర్

**గోపాల్‌పేట, మే 23 ప్రభాతవార్త :** వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని గోపాల్‌పేట నూతన ఎస్సై శశిధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గోపాల్పేట మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించే అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్సై శశిధర్ కి ఎమ్మెల్యే అభినందనలు తెలియజేసి, విధుల్లో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఏదుట్ల గ్రామ సర్పంచ్ సునీత రాజవర్ధన్ రెడ్డి ఉన్నారు.

## ఐదు మంది బైండోవర్

**నాటుసారా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం**

**తహసీల్దార్ పాండు నాయక్**


తహసిల్దార్ కార్యాలయంలో బైండోవర్ కేసులు

**పెద్దమందడి, మే 23 ప్రభాతవార్త :** పెద్దమందడి మండల కేంద్రంలోని నాటు సారా విక్రయించిన కేసు నమోదు కావడంతో శనివారం కొత్తకోట ఎక్సైజ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో ఐదు మంది నిందితులను బైండోవర్ నిర్వహించినట్లు కొత్తకోట ఎక్సైజ్ కానిస్టేబుల్ తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పాండు నాయక్ మాట్లాడుతూ మొదటిసారిగా బైండోవర్ నిర్వహించడం జరుగుతుంది. రెండోసారి లక్ష రూపాయలు జరిమానా జైలుకు పంపడం జరుగుతుందని తహసిల్దార్ పాండు నాయక్ హెచ్చరించారు.

## అల్వాలలో జనగణన కార్యక్రమం


మాట్లాడుతున్న అల్వాల పెద్ద వెంకటరెడ్డి

**పెద్దమందడి, మే 23 ప్రభాతవార్త :** పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో నిర్వహిస్తున్న జనగణన కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామ సర్పంచ్ రాజమహేందర్ రెడ్డి ఇంటిలో జనగణనుప్రక్రియను అధికారులు విజయవంతంగా పూర్తి చేశారు. ఈసందర్భంగాసర్పంచ్ తండ్రీ మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటి వివరాలు సమగ్రంగా నమోదు కావాలని ఏ కుటుంబం లేదా వ్యక్తి జనగణలో మిగలకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. జనగణన కార్యక్రమం విజయవంతం కావడానికి గ్రామపంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సాయి చందర్ రెడ్డి తో పాటు ఆంజనేయులు, దుర్గయ్య పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

**వెల్దండ, మే 23 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని పోతేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పోచమ్మ తండాకు చెందిన రాత్లావత్ కామ్లు అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని సర్పంచ్ కొండల్ యాదవ్ పరామర్శించి రూ. 3వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తుకారంతో పాటు తదితరులు ఉన్నారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

